# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

**ఖానాపూర్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ అంబేద్కర్ నగర్ లలో నిత్యవసర సరుకులను లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ చేతుల మీదుగా పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తాండ్ర చంద్రశేఖర్, డి.సి.లు సుదర్శన్, సంజీవరావు, డాక్టర్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గౌరై గంగాధర్, నాయకులు జన్నారపు శంకర్, మున్సిపల్ కమిషనర్ చిక్యాల రత్నాకర్ రావు అంగన్వాడీ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## అటవీ హక్కుల కమిటీ సమావేశం

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్**

అటవీ భూములపై హక్కు కోసం ఆర్ఓ.ఎఫ్ఆర్ సమావేశం నిర్వహించారు, ఇచ్చోడ మండల కేంద్రములోని స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో శుక్రవారం రోజున అటవీ హక్కుల కమిటీ



సభ్యులైన పంచాయతీ కార్యదర్శులకు, రెవెన్యూ సిబ్బంది మరియు అటవీ సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు, తాసీల్దార్ మోహన్ సింగ్, ఎఫ్.ఆర్.ఓ పాండురంగ్, ఎంపీడీఓ రాంప్రసాద్ అటవీ భూముల హక్కులపై అవగాహన కల్పించారు, ఈ సమావేశములో డిప్యూటీ తాసీల్దార్ రామారావు, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫారెస్ట్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు కు సన్మానం

**కడెం, సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండల కేంద్రం నుండి కోరుట్ల కు వెళ్తున్న ఎంపీకి కడెంలో బిజెపి నాయకులు స్వాగతం పలికి సన్మానం



చేశారు. సన్మానం చేసిన వారిలో బిజెపి పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు అజ్మీరా హరినాయక్, మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేందర్, మండల నాయకులు ముక్కెర గంగాధర్, రామగిరి రంజిత్, హపావత్ రాజేందర్, భూమా రెడ్డి తదితరులు ఉన్నారు

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**కడెం, సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి ఒక్కరూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కడెం ఏ.ఎస్సై అయాజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం కడెం లో ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సై దేవు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు →



## కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టు తగదు

**తాండూర్ సెప్టెంబర్ 23 ,సూర్య మేజర్ న్యూస్**

తాండూర్ మండలంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం నిర్వహించిన పర్యటనను అడ్డుకుంటారనే నేపథ్యంతో పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి



తాండూర్ పోలీస్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళకుండా తెరాస ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులను పోలీసుల చేత అరెస్టులు చేయించడం సరికాదన్నారు. అరెస్ట్ అయినా వారిలో మండల కాంగ్రెస్ యూత్ నాయకులు పుట్ట శ్రీనివాస్ మాదారం వార్డు సభ్యులు కృష్ణ పెళ్లి లక్ష్మణ్ టౌన్ ప్రెసిడెంట్ పోగు రవి ఉప్పట్ల దుర్గా చరణ్ ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిప్యూటీ తహసీల్దార్ కు ఫిర్యాదు

**ఖానాపూర్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణాను



అరికట్టాలని ఏఐఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినారు. ఇసుక అక్రమ రవాణా వలన భూగర్భజలం అడుగంటుందని, పర్యావరణంకు హాని కలుగుతుందని వారు అన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకొని ఇసుక అక్రమ రవాణా కాకుండా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం నాయకులు జనాబ్ అప్సర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## డా. వన్నెల అశోక్ కు టి.పీసీసీలో చోటు



**బోథ్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంలో బోథ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ చెందిన జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ వన్నెల అశోక్ కు చోటు లభించిందని గాంధీ భవన్ వర్గాలు తెలిపారని బోథ్ కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కేరళ జాతీయ సభలకు ఆత్రం సుశీల

**బోథ్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

కేరళలో జరిగే జాతీయ ఆదివాసి మహాసభలకు బోథ్ మండలం బాబేర గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళా, గవర్నర్ అవార్డు గ్రహీత, మహిళా సమాఖ్య మాజీ కార్యదర్శి ఆత్రం సుశీల ఎన్నికైందని బోథ్ మహిళా సమాఖ్య ఏపిఎం మాధవరావు శుక్రవారం ఒక ప్రకటనలో



పేర్కొన్నారు. ఆమె ఎంపిక పట్ల గ్రామస్తులు, ఆదివాసీ సంఘాలు, ఐకేపీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసీలను చైతన్య పరచాలనే తపన, సంకల్పం వల్లనే నేడు ఆమె జాతీయ స్థాయిలో ఎంపిక కావడానికి కారణం అని నాయకులు కొనియాడారు. ఈ నెల 24 నుండి 30 వరకు కేరళలో జరగనున్న సభల్లో ఆమె పాల్గొననున్నారు.

## అంతరాష్ట్ర రహదారి దిగ్బంధం

**బోథ్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక సోనాల మండలం కావాలని డిమాండ్ చేస్తూ సోనాల మండల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన "సోనాల బంద్ " సంపూర్ణంగా విజయవంతం అయింది. అంతరాష్ట్ర



రహదారిని దిగ్బంధం చేశారు. దాదాపు 5 గంటలకు పైగా ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచి పోయాయి కానీ ఏ ఒక్క నాయకుడు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోలేదని సోనాల సాధన సమితి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు ఉద్యమాన్ని తొక్కేయాలని చూస్తున్నారని అది వారి తరం కాదని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా గత 61 రోజులుగా ఉద్యమంలో పాల్గొంటున్నారని మండలం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## సాక్షి రిపోర్టర్ పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**...ఎల్ ఆర్ ఉపాలి**

**ఖానాపూర్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం లో సాక్షి రిపోర్టర్ గా పనిచేస్తున్న లక్ష్మణ్ పై దాడి చేసి, తీవ్ర గాయానికి కారణమైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్ఆర్ ఉపాలి అన్నారు. లక్ష్మణ్ ను గాయపరచడమే కాకుండా ఆయన పైనే కేసు నమోదు చేయించడం సరికాదని అన్నారు. ఆయన పై పెట్టిన కేసును ఎత్తివేసి, ఆయన తలకు తీవ్ర గాయం చేసిన నిందితుడిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేసినారు.

# రాందేవ్ బాబా ఆలయ మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణం గండి రామన్న శివారులో రూ. 50 లక్షల దేవాదాయ శాఖ నిధులతో నిర్మించనున్న రాజస్థానీయులు ఆరాధ్యదైవం శ్రీ రాందేవ్ బాబా మందిర నిర్మాణానికి శుక్రవారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు



దత్తసాయి బాబా ఆలయంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటి కుళాయిలను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ ఆలయానికి, విద్యాలయాలకు మిషన్ భగీరథ నీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాందేవ్ బాబా మందిరం కోసం ప్రభుత్వ స్థలాన్ని, రూ. 50లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. గండి రామన్న ప్రాంతం ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు.గండి రామన్న ప్రాంతంలో పచ్చని చెట్ల మధ్య ఆలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. పట్టణంలో కొత్త పాత ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం గండి రామన్న ప్రాంతంలోనే రూ. 4 కోట్ల 50 లక్షలతో సాయి బాబా, దుర్గామాత, కాళీ మందిరం ఆలయాలను నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్



విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, లైబ్రరీ చైర్మన్ ఎర్రవోతు నవనీత రాజేందర్, ఎఫ్‌సిఎస్ చైర్మన్ ధర్మజి రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, ఎంపిపి రామేశ్వర్ రెడ్డి,దేవర కోట చైర్మన్ లింగం పల్లి లక్ష్మీ నారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, విప్ వేణు, కౌన్సిలర్ ఎర్రవోతు సురేందర్, రాజస్థాన్ సమాజ్ సభ్యులు రూప్ సింగ్, జబ్బర్ సింగ్, కిషన్ సింగ్, పెద్ద ఎత్తున రాజస్థాన్ సమాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ

**లక్షెట్టిపేట సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తించాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల, వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో



బతుకమ్మ చీరల పంపిణీలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్ నేత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందరరేగా టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇలాంటి పథకాలను గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టక ఇప్పుడు కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను చూసి ఓర్వలేక అవాకులు ,చెవాకులు పేలుతున్నరని మండిపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. కరోన కాలంలో కూడా ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాన్ని నిలిపివేయలేదని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో నడిపల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు, మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి సంధ్య జగన్మోహన్ రెడ్డి,కౌన్సిలర్లు ఉమా,సురేష్ నాయక్,గొడిసెల లక్ష్మీ,సాయిని సుధాకర్, రాందేని వెంకటేశ్,సువర్ణ, నాయకులు వెంకట్ స్వామి గౌడ్,సుమన్,ఎమ్మార్వో సనత్ కుమార్ పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**చింతలమానేపల్లి,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే ( ఐజేయు) జిల్లా ద్వితీయ మహాసభలకు జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ గౌడ్ కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకై టీయూడబ్ల్యూజే (ఐజేయు) కృషి చేస్తుందని ఆయన అన్నారు. జిల్లా మహాసభకు ఐజేయు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాశ్ రెడ్డి తో పాటు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈనెల 28వ తేదీన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనీ ఎస్ ఎం గార్డెన్స్ లో నిర్వహించనున్న జిల్లా ద్వితీయ జర్నలిస్టుల మహాసభలకు జిల్లాలోని జర్నలిస్టులు అందరూ తరలివచ్చి తమ ఐక్యతను చాటి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు రాధేశ్యామ్, జిల్లా నాయకులు అమోల్ గౌడ్, ఫాల్కే నాగభూషన్, చౌదరి హరి, లాట్కరి శంకర్, దుర్గం విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం



## భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి

**బోథ్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

దేశ స్వాతంత్రోద్యమ సంచలనం, పోరాట యోధుడు భగత్ సింగ్ అని, ఆ ఉద్యమ వీరునికి భారతరత్న ఇవ్వాలని అలాగే జయంతి వేడుకలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ ఇంతియాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుమేర్ పాషా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర ఎంతో కీలకమైందని ఆ మహనీయుడిని స్మరించు కోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.భగత్ సింగ్ చరిత్ర యావత్తు



సమాజానికి, ముఖ్యంగా నేటి యువతకు తెలిసే విధంగా ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ఏర్పాటు చేయడంతోపాటు భగత్ సింగ్ జయంతి(సెప్టెంబర్ 28), వర్ధంతి(మార్చి 23)లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మున్సిఫ్ నాయకులు సచిన్,రచన,మహేశ్వరి,అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బతుకమ్మ చీరల పంపిణీ

**ఖానాపూర్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్ హాల్ లో శనివారం రోజు ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ నాయక్ చేతుల మీదుగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు, వృద్ధులు వికలాంగులకు ఆసరా పెన్షన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ చిక్యాల రత్నాకర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపినారు. ప్రజలు సకాలంలో వచ్చి బతుకమ్మ చీరలను, ఆసరా పెన్షన్ కార్డులను తీసుకోవాలని ఆయన కోరినారు.

## బాస్కెట్ బాల్ జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

**సోన్ ,సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ని మండలంలోని కడ్తల్ గ్రామ ప్రజలు



ఘనంగా సన్మానించరు. ఆయనకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కొనియాడారు. శ్రీనివాస్ గౌడ్ కు క్రీడలు అంటే ఎంతో మక్కువ అని, జిల్లాలో బాస్కెట్ బాల్ క్రీడను అభివృద్ధి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కడ్తల్ పిఎసిఎస్ డైరెక్టర్ దాస్ , రైతు సమన్వయ సమితి చైర్మన్ బొజ్జ భీమెష్,డీలర్ రాము, వి డి సి చైర్మన్ బర్మా శ్రీకాంత్,వార్డ్ మెంబర్ గుర్రం స్వామి,తెరాస గ్రామ ప్రెసిడెంట్ రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.